| మత్తయి సువార్త 17వ అధ్యాయము | | Matthew Chapter 17 |
|---|---|---|
| ఆరు దినములైన తరువాత యేసు – పేతురును, యాకోబును అతని సహోదరుడైన యోహానును వెంటబెట్టుకొని ఎత్తైన ఒక కొండమీదికి ఏకాంతముగా పోయి | 1 | **And** after six days Jesus taketh Peter, James, and John his brother, and bringeth them up into an high mountain apart. Mark 9:2, Luke 9:28 |
| వారి యెదుట రూపాంతరము పొందెను. ఆయన ముఖము సూర్యుని వలె ప్రకాశించెను. ఆయన వస్త్రములు వెలుగువలె తెల్లనివాయెను. | 2 | And was transfigured before them: and his face did shine as the sun, and his raiment was white as the light. |
| మోషేయుఏలీయాయుఆయనతోమాటలాడుచు వారికి కనబడిరి. | 3 | And, behold, there appeared unto them Moses and Elias talking with him. |
| అప్పుడు పేతురు – "ప్రభువా, మనమిక్కడ ఉండుట మంచిది, నీ కిష్టమైతే ఇక్కడ నీకొకటి, మోషేకొకటి ఏలీయాకొకటి మూడు పర్ణశాలలను కట్టుదును" అని చెప్పెను. | 4 | Then answered Peter, and said unto Jesus, Lord, it is good for us to be here: if thou wilt, let us make here three **tabernacles**; one for thee, and one for Moses, and one for Elias. |
| అతడు ఇంకను మాటలాడుచుండగా,ప్రకాశవంతమైన మేఘము వారిని కమ్మివేసెను.ఆ మేఘములో నుండి "ఈయన నా ప్రియ కుమారుడు, ఈయన యందు నేనానందించు చున్నాను. ఈయన మాట వినుడి" అని ఒక శబ్దము వినిపించెను. | 5 | While he yet spake, behold, a bright cloud overshadowed them: and behold a voice out of the cloud, which said, **This** is my beloved Son, in whom I am well pleased; hear ye him. Mark 9:7, Luke 9:35, 2nd Pet 1:17 |
| శిష్యులు ఆ మాటలు విని మిక్కిలి భయపడి బోర్లపడగా | 6 | And when the disciples **heard** itthey fellon their face, and were sore afraid.2nd Peter 1:18 |
| యేసు వారి యొద్దకు వచ్చి వారిని ముట్టి,"లెండి, భయపడకుడి" అని చెప్పెను. | 7 | And Jesus came and touched them, and said, ***Arise, and be not afraid.*** |
| వారు కన్నులెత్తి చూడగా అక్కడ యేసు తప్ప మరి ఎవరును వారికి కనబడలేదు. | 8 | And when they had lifted up their eyes, they saw no man, save Jesus only. |
| వారు కొండ దిగి వచ్చుచుండగా, యేసు వారితో – "మనుష్య కుమారుడు మృతులలో నుండి లేచువరకు ఈ దర్శనము గూర్చి మీరు ఎవరితోను చెప్పవద్దు" అని వారి కాజ్ఞాపించెను. | 9 | And as they came down from the mountain, Jesus charged them, saying, ***Tell the vision to no man, until the Son of man be risen again from the dead.*** |
| అప్పుడాయన శిష్యులు – "ఇలాగైతే శాస్త్రులు ఏలీయా ముందు రావలెనని ఎందుకు చెప్పుచున్నారు" అని ఆయన నడుగగా, | 10 | And his disciples asked him, saying, Why then say the scribes that Elias must **first** come? Mal 4:5, Mark 9:11 |
| ఆయన వారితో "ఏలీయా వచ్చి సమస్తమును చక్కబెట్టునను మాట నిజమే. | 11 | And Jesus answered and said unto them, ***Elias truly shall first come, and restore all things.*** **Mal 4:6, Mark 9:12, Luke 1:16** |
| ఏలీయా ఇది వరకే వచ్చెను, వారతనిని ఎరుగక తమ కిష్టము వచ్చినట్లు ప్రవర్తించిరి.మనుష్య కుమారుడుకూడా ఆలాగే వారి చేత శ్రమలుపొందబోవుచున్నాడని మీతో చెప్పుచున్నాను" అనెను | 12 | ***But I say unto you, That Elias is come already, and they knew him not, but have done unto him whatsoever they listed. Likewise shall also the Son of man suffer of them.*** **Mark 9:13** |
| అప్పుడాయన బాప్తిస్మమిచ్చు యోహానును గూర్చి తమతో చెప్పెనని శిష్యులు గ్రహించిరి. | 13 | Then the disciples understood that he spake unto them of John the Baptist. |
| వారు జనసమూహముల యొద్దకు వచ్చినప్పుడు, ఒకడు యేసు నొద్దకు వచ్చి ఆయన యెదుట మోకరిల్లి | 14 | And **when** they were come to the multitude, there came to him a certain man, kneeling down to him, and saying, Luke 9:37 |
| "ప్రభువా, నా కుమారుని కరుణింపుము వాడు మూర్ఛ రోగియై మిక్కిలి బాధపడుచున్నాడు. తరుచుగా నిప్పులలోను నీళ్ళలోను పడుచున్నాడు. | 15 | Lord, have mercy on my son: for he is lunatick, and sore vexed: for ofttimes he falleth into the fire, and oft into the water. |
| నీ శిష్యుల యొద్దకు వానిని తీసుకొని వచ్చితిని గాని వారు వానిని స్వస్థపరచ లేకపోయిరి" అని చెప్పెను. అందుకు | 16 | And I brought him to thy disciples, and they could not cure him. |
| యేసు – "విశ్వాసము లేని మూర్ఖతరమువారలారా, మీతో నేనెంతకాల ముందును?ఎంతవరకుమిమ్మును సహింతును? వానిని నా యొద్దకు తీసుకొని రండి'అని చెప్పెను. అంతట | 17 | Then Jesus answered and said, ***O faithless and perverse generation, how long shall I be with you? how long shall I suffer you? bring him hither to me.*** |
| యేసు ఆ దయ్యమును గద్దింపగా అది వానిని వదలి పోయెను. ఆ ఘడియ నుండి ఆ చిన్నవాడు స్వస్థత నొందెను | 18 | And Jesus rebuked the devil; and he departed out of him: and the child was cured from that very hour. |

| | | |
|---|---|---|
| తరువాత శిష్యులు ఏకాంతముగా యేసు నొద్దకు వచ్చి "మేము ఎందుచేత దానిని వెళ్ళగొట్ట లేకపోతిమి" అని ఆయననడిగిరి. | **19** | Then came the disciples to Jesus apart, and said, Why could not we cast him out? |
| అందుకాయన–"మీ అల్ప విశ్వాసముచేతనే. మీకు ఆవగింజంత విశ్వాస మున్న యెడల ఈ కొండను చూచి ఇక్కడ నుండి అక్కడకు పొమ్మనగానే అది పోవును. మీకు అసాధ్యమైనది ఏదియు నుండదని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" అని వారితో చెప్పెను. | **20** | And Jesus said unto them, ***Because of your unbelief: for verily I say unto you, If ye have faith as a grain of mustard seed, ye shall say unto this mountain, Remove hence to yonder place; and it shall remove; and nothing shall be impossible unto you.*** **Matt 21:21, Mark 11:22, Luke 17:6, 1st Cor 12:9** |
| మరియు ఆయన వారితో "ప్రార్థన వలననే గాని మరిదేని వలన నైనను ఈ విధమైనది వదలిపోవుట అసాధ్యము" అని చెప్పెను. | **21** | ***Howbeit this kind goeth not out but by prayer and fasting.*** |
| వారు గలిలయలో సంచరించుచుండగా యేసు తన శిష్యులతో "మనుష్య కుమారుడు మనుష్యుల చేతికి అప్పగింపబడబోవు చున్నాడు. | **22** | And while they abode in Galilee, Jesus said unto them, ***The Son of man shall be betrayed into the hands of men:*** |
| వారాయనను చంపుదురు మూడవదినమున ఆయన తిరిగి లేచును" అని వారితో చెప్పగా వారు బహుగా దుఃఖపడిరి. | **23** | ***And they shall kill him, and the third day he shall be raised again.*** And they were exceeding sorry. **Matt 16:21, 20:19, Mark 8:31, 9:31, 10:34, Luke 9:22, 18:33, 24:7 Matt 16:21,20:19, 26:61, 27:63, Mark 8:31, 10:34, 9:22, 18:33, 24:7, John 2:19** |
| వారు కపెర్నహూమునకు వచ్చినపుడు అరషెకెలు అను పన్నును వసూలు చేయువారు పేతురు నొద్దకు వచ్చి - మీ బోధకుడు ఈ అరషెకెలు చెల్లించడా అని అడుగగా, చెల్లించునని చెప్పెను. | **24** | And when they were come to **Capernaum**, they that received tribute money came to Peter, and said, Doth not your master pay tribute? Mark 9:33 |
| అతడు యింటిలోనికి వచ్చిమాట్లాడక ముందే యేసు ఆ సంగతి నెత్తి –"సీమోనా, నీకేమి తోచుచున్నది?భూరాజులుపన్నును సుంకమునుఎవరియొద్ద వసూలుచేసెదరు?కుమారులయొద్దనా?అన్యులనొద్దనా?" అని అడుగగా, | **25** | He saith, Yes. And when he was come into the house, Jesus prevented him, saying, ***What thinkest thou, Simon? of whom do the kings of the earth take custom or tribute? of their own children, or of strangers?*** **Matt 22:21, Rom 13:7** |
| "అన్యుల యొద్దనే" అని అతడు చెప్పెను. అప్పుడు యేసు "ఆలాగైతే కుమారులు స్వతంత్రులే, | **26** | Peter saith unto him, Of strangers. Jesus saith unto him, ***Then are the children free.*** |
| అయినను మనము వారికిఅభ్యంతరము కలుగజేయకుండునట్లు నీవు సముద్రమునకు పోయి గాలము వేసి మొదట పైకి వచ్చు చేపను పట్టుకొని, దాని నోరు తెరచిన యెడల ఒక షెకెలు దొరకును దానిని తీసుకొని నాకొరకును నీకొరకును వారికిమ్ము" అని అతనితో చెప్పెను | **27** | ***Notwithstanding, lest we should offend them, go thou to the sea, and cast an hook, and take up the fish that first cometh up; and when thou hast opened his mouth, thou shalt find a piece of money: that take, and give unto them for me and thee.*** |